

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ జీవగడ్డ
తెలంగాణ జీవగడ్డ పేపర్,
చానల్‌లో పనిచేయుటకు
జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు,
మండల రిపోర్టర్స్ కావలెను.
ఆసక్తి గలవారు వెంటనే
కాల్ చేయండి 7993613224



ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , గురువారం 05-02-2026 సంపుటి :02 సంచిక : 114 పేజీలు :02 వెల : 3.00


# ఆపరేషన్.. 'స్వచ్ఛ మేడారం'

**లక్షల మంది వదిలిన వ్యర్థాలతో ఆదివాసీల ఆరోగ్యానికి ముప్పు**

**చెత్తతో దారుణంగా మారిన మేడారం పరిసర ప్రాంతాలు**

**పారిశుధ్య పనుల్లో నిమగ్నమైన 5 వేల మందికిపైగా సిబ్బంది**

**రోజుకు వెయ్యి టన్నులకు పైగా చెత్త, వ్యర్థాల తొలగింపు**

**ఓరుగల్లులోని స్వచ్ఛంద సంస్థలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ కదలాల్సిన తరుణం**





మేడారం మహాజాతర ముగిసింది. అయితే.. జాతరకు విచ్చేసిన వారు వదిలివెళ్లిన వ్యర్థాలతో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉంది. దీంతో.. ఈ చెత్తను తొలగించేందుకు దాదాపు 5వేల మంది సిబ్బందితో పనులు నిర్వహిస్తున్నారు.మేడారం మహాజాతర ముగిసింది. లక్షలాది మంది భక్తులు తరలిరావటంతో మహాజాతర కిక్కిరిసిపోయింది. నెల రోజులుగా మహాజాతరకు వస్తున్న భక్తులు మేడారం(వీవఝుతీఝుఎ)లో బస చేసి... ఎన్నో వ్యర్థాలను, చెత్తను వదిలేశారు. జాతర ముగిసిపోగానే ఎక్కడి భక్తులు అక్కడికి సేఫ్‌గా చేరుకున్నారు. కానీ, మేడారంలో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోయింది. జంతువుల వ్యర్థాలు కంపుకొట్టే పరిస్థితి వచ్చింది. ఈసారి కోళ్లు భారీ ఎత్తున మృతిచెందాయి. వాటి వ్యర్థాలను తొలిగించటం సిబ్బందికి సవాల్‌గా మారింది. ఆదివాసీల ఊళ్లలో దుర్గంధం చేరకముందే శుభ్రం చేయాలనే లక్ష్యంతో సుమారు ఐదువేల మంది పారిశుధ్య కార్మికులు రంగంలోకి దిగారు. అలాగే ఓరుగల్లు యువత, విద్యార్థులు కూడా ముందుకు వస్తే స్వచ్ఛ మేడారం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.మేడారం మహాజాతరకు లక్షల మంది భక్తులు వచ్చా రు.

2



## న్యాయదేవత దుఃఖిస్తోంది

**సీఎం మమతా బెనర్జీ**

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వివాదంపై మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా కోర్టుకు హాజరైన ఆమె.. తన పిటిషన్‌పై స్వయంగా వాదనలు వినిపించారు.ఈ క్రమంలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'తలుపుల వెనుక న్యాయ దేవత దుఃఖిస్తోంది' అని అన్నారు. సుప్రీంకోర్టులో అయినా తమకు న్యాయం జరగాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు

3

## భార్యాభర్తల ఫోన్లు ఎవరైనా వింటారా?



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై ఆయన నిప్పులు చెరిగారు.

3




## నా కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టకు

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు.బుధవారం నాడు జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై శాసనసభ స్పీకర్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా అని సంజయ్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నా. సంజయ్ నీకు దొంగ బుద్ధి ఎందుకు?స్పీకర్ తీర్పుతో పద్ధతిగా ఉండు. నా కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టకు. నీ బీఆర్ఎస్ పార్టీలో నువ్వు కరెక్ట్‌గా ఉండు.

3

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక


## కమాండెంట్ పాగుంట వెంకట్రాములుకు ప్రెసిడెంట్ మెడల్



**తెలంగాణ జీవగడ్డ,మంచిర్యాల**

మంచిర్యాల జిల్లా గుడిపేట పదమూడవ బటాలియన్ కమాండెంట్ పాగుంట వెంకట్రాములుకు దేశంలోని అత్యున్నత పోలీస్ గౌరవం 'ప్రెసిడెంట్ మెడల్'కు ఎంపికయ్యారు. గద్వాల జిల్లా కేంద్రంలోని వడ్ల వీధి నివాసి వెంకట్రాములు పోలీస్ శాఖలో అంచెలంచెలుగా ఎదిగి ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు ఈ గౌరవం లభించింది.భారత ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ ఈ ఎంపికను అధికారికంగా ప్రకటించారు. వెంకట్రాములు తన కర్తవ్యాల్లో అసాధారణ నిబద్ధత, సేవా దైవత్వం ప్రదర్శించి ఈ స్థాయికి చేరుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకుడు పి.పోషం బృందం వెంకట్రాములును అభినందించి, పుష్పాలు అందించి సన్మానించారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు

**తెలంగాణ జీవగడ్డ, సిద్దిపేట ఫిబ్రవరి 04**



సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ఆరుగురు వ్యక్తులను మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి ఆరుగురు వ్యక్తులకు 62,000/- జరిమానా విధించారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇద్దరికి ఒక్కొక్కరికి 5,000 చొప్పున మొత్తం 10,000/- జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పెద్దపల్లి మున్సిపాలిటీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం
### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**తెలంగాణ జీవగడ్డ, పెద్దపల్లి**



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్బంగా బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విచ్చిన్నం చేసిన కూడా కాంగ్రెస్ పార్టీ దాన్ని గాడిలో పెట్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకెళు న్నామని అన్నారు.. బీఆర్ఎస్ పది ఏళ్ల పరిపాలనలో పట్టణాలను, పల్లెలను గాలికొదిలేశారని, ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఎద్దేవా చేశారు.ఎన్నికలు వస్తె అడ్డగోలుగా మాటలు చెప్పే పార్టీ బీఆర్ఎస్ పార్టీతో పాపు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి పెద్దపల్లి జిల్లాకు నిధులు కేటాయించలేదని పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గత బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్ లను అరకొరగా కట్టి లబ్దిదారులకు అందించలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత డబుల్ బెడ్ రూం లకు మౌలిక సదుపాయాలు కల్పించి అందించిన ఘనత ఎమ్మెల్యే విజయరమణ రావుదే అని అన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రజాప్రతినిధులు కనీస వేతనాల చైర్మన్ జానక్ ప్రసాద్, శశిభూషణ్ కాచే, తోట్ల తిరుపతి యాదవ్, తాడూరి శ్రీమాన్, గోపగాని సారయ్య, పర్వేజ్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

---

## ఆపరేషన్.. 'స్వచ్ఛ మేడారం'




మేడారం మహాజాతర ముగిసింది. అయితే.. జాతరకు విచ్చేసిన వారు వదిలివెళ్లిన వ్యర్థాలతో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉంది. దీంతో.. ఈ చెత్తను తొలగించేందుకు దాదాపు 5వేల మంది సిబ్బందితో పనులు నిర్వహిస్తున్నారు. మేడారం మహాజాతర ముగిసింది. లక్షలాది మంది భక్తులు తరలిరావటంతో మహాజాతర కిక్కిరిసిపోయింది. నెల రోజులుగా మహాజాతరకు వస్తున్న భక్తులు మేడారం(వీవఖుతీఖుఎ)లో బస చేసి... ఎన్నో వ్యర్థాలను, చెత్తను వదిలేశారు. జాతర ముగిసిపోగానే ఎక్కడి భక్తులు అక్కడికి సేఫ్గా చేరుకున్నారు. కానీ, మేడారంలో టన్నుల కొద్ది చెత్త పేరుకుపోయింది. జంతువుల వ్యర్థాలు కంపుకొట్టే పరిస్థితి వచ్చింది. ఈసారి కోళ్లు భారీ ఎత్తున మృతిచెందాయి. వాటి వ్యర్థాలను తొలిగించటం సిబ్బందికి సవాల్గా మారింది. ఆదివాసీల ఊళ్లలో దుర్గంధం చేరకముందే శుభ్రం చేయాలనే లక్ష్యంతో సుమారు ఐదువేల మంది పారిశుధ్య కార్మికులు రంగంలోకి దిగారు. అలాగే ఓరుగల్లు యువత, విద్యార్థులు కూడా ముందుకు వస్తే స్వచ్ఛ మేడారం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.మేడారం మహాజాతరకు లక్షల మంది భక్తులు వచ్చా రు. నెల రోజులుగా మేడారం మహాజాతరకు భక్తుల రాక మొదలవ్వటంతో పరిసర ప్రాంతాల్లో భారీగా చెత్త, చెదా రం, జంతు వ్యర్థాలు పోగయ్యాయి. మేడారంతో పాటు కొంగల గట్టు, గుడ్డేలుగుల గుట్ట, గట్టు మైసమ్మగుడి, రెడ్డిగూడెం, కొత్తూరు, కన్నెపల్లి, నార్లాపూర్, ఊరట్టం తదితర ప్రాంతాల్లో భక్తులు బస చేశారు. రెండుమూడు రోజులు ఇక్కడే గుడారాలు, టెంట్లు వేసుకొని కుటుంబ సభ్యులతో భక్తులు బస చేశారు. వేలాది టన్నుల చెత్త, చెదారం, వ్య ర్థాలు పోగయ్యాయి. గత 2024 మహాజాతరలో సుమారు 3వేల టన్నుల చెత్తను గుర్తించగా, ఇందులో 1,021 టన్నులు ప్లాస్టిక్, 420 టన్నులకు పైగా జంతు వ్యర్థాలు పోగయినట్లుగా అధికారులు గుర్తించారు.మరో 1,500 టన్నుల చెత్తలో భూమిలో తేలికగా కలిసిపోయే బియ్యం, బెల్లం, కొబ్బరి, ఆహార వ్యర్థాలు తదితరాలు ఉన్నాయి. 52 శాతం భూమిలో కలిసి పోయే చెత్త ఉండగా, ఇక భూమిలో తేలికగా కలిసి పోని గాజు, ప్లాస్టిక్ 48శాతం వరకు ఉంది. ఈసారి కూడా భారీగా చెత్త, చెదారం, వ్యర్థాలు పోగవ్వటంతో వాటిని తొలిగించే పనిలో సిబ్బంది ఉన్నారు. మహాజాతరలో పోగైన వ్యర్థాల్లో సుమారు 100టన్నులకు పైగా బాటిళ్ల వ్యర్థాలే ఉన్నట్లుగా సిబ్బంది గుర్తిస్తున్నారు. వీటిలో 50శాతం వరకు బాటిళ్లు రీసైక్లింగ్ అవుతుండగా, మిగతా 50శాతానికి పైగా బాటిళ్లు జాతర అవరణలో పగిలిపోయాయి.ఎవఖు1.2.యజాౖస్త్రపంట పొలాల్లో గాజు పెంకులు ఉండటం వలన పొలాల్లోకి వెళ్లే రైతులకు, కూలీలకు, పశువులకు గాయాలు అయ్యే ప్రమాదం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పచ్చని అడవి భూమిలో కలిసిపోయిన ప్లాస్టిక్తో భవిష్యత్తులో భారీ నష్టాలు ఉంటాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతోంది. ఈసారి వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందాయి. మృతి చెందిన కోళ్లు కుప్పలు కుప్పలుగా ఉండగా, వెంటనే వాటిని పూడ్చి వేస్తున్నారు.స్వచ్ఛ మేడారం కోసం..ప్రపంచవ్యాప్తంగా ఈసారి మేడారానికి గుర్తింపు లభించింది. విదేశీయులు కూడా భారీగా వచ్చారు. ట్రాఫిక్ జామ్తో భక్తులు ఇబ్బంది పడగా, మిగతా విషయాల్లో భక్తులు పెద్దగా ఇబ్బంది పడలేదని తెలుస్తోంది. మేడారానికి వచ్చిన అతిథులు భక్తులని, వారు విడిచి వెళ్లిన చెత్త, చెదారం, వ్యర్థాలను తొలగించాల్సిన బా?ధ్యత ఓరుగల్లు బిడ్డలపైనే ఉందని, ఒక్క పారిశుధ్య కార్మికులే కాకుండా ఓరుగల్లులో ఉన్న అన్ని కళాశాలల్లోని ఎన్సీసీ విద్యార్థులు, ఎన్సీసీ బృందాలు ముందుకు వచ్చి సేవలు అందించాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు కూడా ముందుకు వస్తే మేడారం స్వచ్ఛతగా మారుతుందని, ఆదివాసీల ఆరోగ్యాన్ని కాపాడిన వారవుతారనే వ్యాఖ్యలు వినబడుతున్నాయి. జాతర సమయంలో వలంటీర్స్గా పని చేసేందుకు ఎన్నో సంఘాలు, సంస్థలు ముందుకు వచ్చాయి.అదే తరహాలో స్వచ్ఛ మేడారం కోసం కదలిరావాలని ఆదివాసీలు కోరుతున్నారు. 2020లో మేడారం జాతరలో సీఆర్పీఎఫ్ జవాన్ల స్వచ్ఛ భారత్ను నిర్వహించారు. మేడారం మహాజాతర సందర్భంగా పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తొలిగించి.. ఆదివాసీల ఆరోగ్యానికి బాసటగా నిలిచారు. సీఆర్పీఎఫ్ డి-39 బెటాలియన్, ఎఫ్-58 సీఆర్పీఎఫ్ బెటాలియన్లోని జవాన్లు, అధికారులతో పాటు పస్రా, తాడ్వాయి పోలీసులు కూడా ఈ స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ సారి జవాన్లు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, ఉద్యోగులు ముందుకు రావాలని మేడారం భక్తులు కోరుతున్నారు.

# మమత 'సర్' పోరు

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేడు సుప్రీంకోర్టులో ప్రత్యక్షమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను సవాల్ చేస్తూ, తన రాష్ట్రంలో దానిని తక్షణం ఆపివేయాలంటూ ఆమె న్యాయపోరాటం చేస్తున్నారు. సర్ అమలు న్యాయబద్ధం కాదంటూ ఆమెపార్టీ ఇటీవల కోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. విచారణ నేడు జరుగుతున్న నేపథ్యంలో, జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్న ఆమెకు కోర్టుకూడా వ్యక్తిగత హాజరుకు అనుమతించడంతో ఢిల్లీలోనే ఉన్న మమత వచ్చి సర్ మీద తన అభ్యంతరాలను స్వయంగా విన్నవించుకుంటారని మీడియా అంటోంది.మమతా బెనర్జీ తన 'సర్' వ్యతిరేకపోరాటాన్ని దేశరాజధానికి మార్చి రాజకీయంగా మంచి ఎత్తు వేశారని విశ్లేషకుల అంచనా. సోమవారం సీఈసీతో భేటీకోసం ఆమె ఆదివారం ఢిల్లీలో ఒక పెద్ద బృందంతో కాలూనారు. పార్టీ నాయకులు, కార్యకర్తల నినాదాలు, నిరసనల హడావుడి ఎలాగూ ఉండగా, సర్‌తో నష్టపోయినవారంటూ కొందరిని ఆమె తనతోపాటు ఢిల్లీ తీసుకువచ్చారు. నిరసన ఘాటుగా ఉండాలంటే నల్లబాడ్జీలు సరిపోవని అనుకున్నారేమో, సదరు సర్ బాధితులతో పాటు తాను కూడా నల్లశాలువా కప్పుకొని ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ఎంత అమానుషమైనదో వివరించారు. సీఈసీతో జరిపిన గంటన్నర భేటీలోనూ ఏమి జరిగిందన్నది మనకు స్పష్టంగా తెలియదు కానీ, ఉభయపక్షాలు పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకున్నాయి. ఎన్నికల సంఘం మీద ఆమె తీవ్ర ఆరోపణలు చేశారని, తాము జవాబు చెబుతున్నప్పుడు మాత్రం తృణమూల్ నాయకులు ఉద్దేశపూర్వకంగా పదేపదే అడ్డుతగిలారని అధికారుల విమర్శ. గట్టిగా మాట్లాడుతూ మమత పలుమార్లు టేబుల్‌ను బలంగా చరిచారనీ, సమాధానం పూర్తిగా వినకుండానే ఆగ్రహంగా వెళ్ళిపోయారని వారంటున్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అహంకారనీ, జమీందారులాగా ప్రవర్తిస్తూ తృణమూల్ బృందాన్ని అవమానించారని మమత ఆరోపణ. ఎప్పటిలాగానే ఆయనను బీజేపీ బ్రోకర్ అని ఆడిపోసుకున్నారామె. జగ్‌దీప్ ధన్‌కర్‌కు పట్టిన గతే జ్ఞానేశ్‌కూ పడుతుందని ఆమె జోస్యం చెప్పారు. ఢిల్లీలోని బంగభవన్‌కు రక్షణగా స్వరాష్ట్రం నుంచి పెద్దసంఖ్యలో పోలీసులను తెచ్చుకున్న ఆమె, ఢిల్లీ పోలీసులను కూడా అక్కడ మోహరించినందుకు మండిపడుతున్నారు.బెంగాలీల పేర్లు, ఇంటిపేర్ల స్పెల్లింగులో స్వల్ప తేడాలు సర్వసాధారణమనీ, అయినా వాటిని బూచిగా చూపి లక్షలాది పేర్లు తొలగిస్తున్నారని మమత ఆరోపణ. పాత జాబితాలను డిజిటలైజ్ చేసే క్రమంలో కృత్రిమమేధ వినియోగం లక్షలాది ఓటర్లకు అన్యాయం చేసిందని, మైక్రో అబ్జర్వర్ల పేరిట ఎనిమిదివేలమందిని రంగంలోకి దించడం కూడా ఈసీ--బీజేపీ సంయుక్త కుట్రని ఆమె అంటున్నారు. ఓటరు జాబితాలో ఉన్న వృద్ధులను సైతం ఆస్పత్రిలో పురుడుపోసుకున్న ఆధారాన్ని ఈసీ అడుగుతోందని, నరేంద్రమోదీకి సైతం ఇది సాధ్యమేనా అని ఆమె ప్రశ్న.బిహార్‌లో సర్ సందర్భంగా, ఆధార్‌ను సైతం కాదన్న ఎన్నికల సంఘం చివరకు సుప్రీంకోర్టు ఒత్తిడికి లొంగి సరేనన్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి లక్షలాదిపేర్లు గల్లంతైనాయి. పశ్చిమబెంగాల్‌లో సర్ ప్రక్రియను ఉద్దేశించి పక్షంరోజులక్రితం కూడా సుప్రీంకోర్టు కొన్ని ఆదేశాలు ఇచ్చింది. రెండు దశాబ్దాలనాటి జాబితాలతో కుస్తీపడుతున్న అధికారులు అనుభవిస్తున్న ఒత్తిడిని, పౌరులు ఓట్లు కోల్పోయే ప్రమాదాన్ని గమనించి కోర్టు కొన్ని ఆదేశాలు ఇచ్చింది. ముఖ్యంగా, పిల్లలూ వారి తల్లిదండ్రుల పేర్లు ఇంటిపేర్లలో స్వల్పతేడాలు, వేర్వేరు స్పెల్లింగులు, నమ్మశక్యం కానంత వయసు అంతరాలు వంటివి పరిష్కరించడానికి వీలుగా కోటీపాతికలక్షలమంది పేర్లను ఆయా గ్రామపంచాయతీలు, బ్లాక్, వార్డు కార్యాలయాల్లో ప్రదర్శించాలనీ, జవాబు చెప్పుకోవడానికి తగినంత సమయం ఇవ్వాలని, విచారణ సమయంలో తగినంత సిబ్బందిని నియమించి, ప్రతీదశలోనూ రసీదులు ఇవ్వాలనీ, తుది నిర్ణయానికి కారణాలు తెలియచేయాలని కోర్టు మార్గనిర్దేశనం చేసింది. పాత జాబితాలను ప్రక్షాళించే బృహత్ కర్తవ్యాన్ని ఎన్నికల సంఘం నెత్తినెత్తుకోవడాన్ని ఎవరూ ఆక్షేపించడం లేదు. కానీ, ఎన్నికలు ముంచుకొస్తున్న రాష్ట్రాల్లో దానిని హడావుడిగా అమలుచేయడమే విమర్శలకు కారణమవుతున్నది. తీవ్రమైన ఒత్తిళ్ళు, గడువుల మధ్య బీఎల్‌వోలు పలురకాల తప్పులు చేయడంతోపాటు, అనేకమంది తీవ్ర అనారోగ్యం పాలైనారు. సర్ మంచిచెడులను మొదట్లోనే నిర్ధారించి, నిలువరించాల్సిన న్యాయస్థానాలు ఆ పని చేయని కారణంగా ఇప్పుడు ఎప్పటికప్పుడు ప్రక్రియను గాడినపెట్టవలసి వస్తున్నది.

# ఎమ్మెల్యే సంజయ్‌కి మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు.



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై శాసనసభ స్పీకర్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా అని సంజయ్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నా. సంజయ్ నీకు దొంగ బుద్ధి ఎందుకు?. స్పీకర్ తీర్పుతో పద్ధతిగా ఉండు. నా కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టకు. నీ బీఆర్ఎస్ పార్టీలో నువ్వు కరెక్ట్‌గా ఉండు. నా పార్టీ అంతర్గత విషయాల్లో ఎందుకు వేలు పెడుతున్నావు?. అభివృద్ధి అంటే పక్కింట్లోకి కన్ను వేయడమా?. గడిచిన రెండు ఏళ్లలో సీఎం రేవంత్‌తో ఉండి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటీ చెప్పు.. సంజయ్?' అని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు.మరోవైపు ఏడాదిన్నర కాలంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనూ ఘాటుగా విమర్శించారు. తాజాగా మున్సిపల్ ఎన్నికల వేళ టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్టు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించినట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# భార్యాభర్తల ఫోన్లు ఎవరైనా వింటారా?



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై ఆయన నిప్పులు చెరిగారు.భార్యాభర్తల ఫోన్లు ఎవరైనా వింటారా?: సీఎం రేవంత్నల్గొండ, ఫిబ్రవరి 04: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా శక్తి ఎదుట ఎవరూ నిలువలేరన్నారు. అన్ని వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. గతంలో ఒక్క కొత్త రేషన్ కార్డయినా ఇచ్చారా? అంటూ గత ప్రభుత్వాన్ని రేవంత్ ప్రశ్నించారు. తమ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందని గుర్తు చేశారు.3.15 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి. 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే వరికి రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. రైతులకు రూ.21వేల కోట్ల మేర రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ వివరించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆడబిడ్డలంతా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు సైతం రావన్నారు. తమ ప్రభుత్వం చేసిన పనులు చూసి ఓటు వేయాలని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. రెండేళ్లలో పేదలు, గిరిజనుల సంక్షేమం కోసం ఎంతో చేశామని చెప్పుకొచ్చారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చెరిగారు. ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు కానీ.. పేదలను పట్టించుకోలేదంటూ బీఆర్ఎస్ నేతల వైఖరిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ ఎండగట్టారు. నియోజకవర్గానికి 3,500 చొప్పున.. రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్‌బీసీని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు రేవంత్ రెడ్డి. కానీ తాము ఈ ఎస్ఎల్‌బీసీ పనులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మామ, అల్లుడు, బామ్మర్ది కలిసి నల్గొండ జిల్లాపై విషం చిమ్మారంటూ బీఆర్ఎస్ అగ్రనేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. గంజికి గతిలేనోళ్లు కూడా బెంజి కార్లు కొన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ.. భార్యాభర్తల ఫోన్లు ఎవరైనా వింటారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. సినిమా తారల ఫోన్లు సైతం విన్నారని తెలిపారు. జాతిపితకు నోటీసులు ఇస్తారా? అని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కేడర్ తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు జాతిపిత.. మీ జాతి ఏంటి?.. నీతి ఏంటి? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతలపై నిప్పులు చెరిగారు. దోపిడీ చేసిన దొంగలు జాతిపిత ఎలా అవుతారు? అంటూ వారిని సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. వెయ్యి ఎకరాల్లో ఫామ్‌హౌస్ నిర్మించుకున్న మీలాంటోళ్లని.. జాతిపిత అంటే.. ఆత్మహత్య చేసుకుని చావాలని వ్యంగ్యంగా పేర్కొన్నారు.తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసినోళ్లు జాతిపిత అవుతారని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకుని నేలకు ముక్కు రాయుండంటూ వారికి స్పష్టం చేశారు. రెండేళ్లే పూర్తయ్యాయి.. మరో 8 ఏళ్లు తామే అధికారంలో ఉంటామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిరంతర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌నే గెలిపించాలని ప్రజలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక







## పోలీసులను ఆశ్రయించిన

# ఈషా రెబ్బ

అచ్చ తెలుగు నటి ఈషా రెబ్బ పోలీసులను ఆశ్రయించింది. తనపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.

అచ్చ తెలుగు నటి ఈషా రెబ్బ పోలీసులను ఆశ్రయించింది. తనపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఇన్స్టాగ్రామ్ లో తాను పెట్టే పోస్టుల కింద అసభ్యకరమైన కామెంట్స్ పెడుతున్నాడని, అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఇక ఈషా ఫిర్యాదును అందుకున్న పోలీసులు చర్యలు చేపడతామని తెలిపారు. ఇందుకు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

ఈషా రెబ్బ.. అంతకు ముందు ఆ తరువాత అనే సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది. వరుస అవకాశాలు వచ్చినా ఈషాకు మాత్రం విజయాలు దక్కలేదు. ఈ మధ్యనే ఓం శాంతి శాంతి శాంతిః సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా కూడా ఈషాకు విజయాన్ని అందించలేకపోయింది. ఇక ఇదే సినిమాలో హీరోగా నటించిన దర్శక నటుడు తరుణ్ భాస్కర్ తో ఆమె ప్రేమలో ఉందని, త్వరలోనే ఈ జంట పెళ్లిచేసుకోబోతుందని వార్తలు వచ్చాయి. దీనిపై తరుణ్ భాస్కర్ సమయం వచ్చినప్పుడు చెప్తాను అని చెప్పగా.. ఈషా మాత్రం దాటివేసింది. మరి త్వరలోనే ఈ శుభవార్తను అభిమానులతో పంచుకుంటుందేమో చూడాలి.

